

పోరాడి రాజులు అవుతారో, అమ్ముకొని బానిసలు అవుతారో, నిర్ణయం మీ చేతుల్లోనే ఉంది.
- డా. బి.ఆర్ అంబేద్కర్

# జనస్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 | సంచిక : 31 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 07-02-2021 ) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## ముప్పల నగేష్ హత్య కేసు నిందితులను వెంటనే అరెస్టు చేయాలి : జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు




విశాఖపట్నం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో ఈ నెల 21న జాయిన్ అయిన ముప్పల నాగేష్ జనవరి 26 మధ్యాహ్నం ఒంటి గంటకు తల్లిదండ్రులతో మాట్లాడిన కొద్ది సేపటికే అతి దారుణంగా హాస్టల్ గదిలోనే దారుణంగా హింసింపబడి తర్వాత దగ్గర్లో ఉన్న తోటలో సజీవ దహనం చేసిన ఘటన ఎటువంటి వారినైనా కలచి వేస్తుంది. శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్న నాగేష్ ఆ తర్వాత బుధవారం ఉదయం సీతంపేట సమీపంలోని జీడి తోటలో సజీవదహనం అయిన విషయం పోలీసుల ద్వారా విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు శ్రీ ముప్పల గోపాల్ మరియు శ్రీమతి సుందరి ఇంకా బంధుమిత్రులు అందరూ కలిసి ఘటనా స్థలానికి చేరి గొడవ చేసిన పిదప తల్లి కంప్లైంట్ ఇచ్చిన తర్వాత జె ఆర్ పురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. సజీవ దహనం అయిన తర్వాత కూడా కళాశాల యాజమాన్యం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి ఏ విధమైన ప్రకటన రాకపోవడం అందరికీ సందేహాలకు తావిస్తుంది.

**విద్యార్థి ముప్పల నగేష్ హత్య కేసు నిందితులను వెంటనే అరెస్టు చేయాలి :**

ముప్పలరేవు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి ముప్పల నాగేష్ సజీవదహనం హత్య కేసు అత్యంత హృదయ విచారకరమైనదని. ఈ ఘటనపై పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ శివశంకర్ గారు, శ్రీ బొలిశెట్టి సత్య నారాయణ గారు ఫిబ్రవరి 1 వ తేదీన మృతుడి గ్రామమైన ముప్పలరేవు గ్రామంలో పర్యటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అలాగే గ్రామస్తులను కలిసి ( మిగతా 3 లో )

## ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడానికి జనసేన కృషి



న్యూస్ ( జనస్వరం ) : విశాఖ ఉక్కు కర్మాగారం... తెలుగువారి ఆత్మగౌరవానికి, ఆకాంక్షలకు ప్రతీక. ఇటువంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు నుంచి పెట్టుబడుల ఉపసంహరణ బాధాకరమేనని జనసేన భావిస్తోంది. 22 వేల ఎకరాల్లో విస్తరించి 17 వేల మంది పర్మినెంట్, 16 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులతోపాటు సుమారు లక్షమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పిస్తున్న ఈ ప్లాంటు ప్రైవేట్ యాజమాన్యాల చేతుల్లోకి వెళ్లిపోవడం అనేది జనసేన అభీష్టానికి వ్యతిరేకం.

ఒకసారి ఈ కర్మాగారం చరిత్ర పుటలను తిరగేస్తే ఈ కర్మాగారం ఆవిర్భావం కోసం 32 మంది ప్రాణాలను వదిలారు. వందలాది మంది నిర్బంధాలకు గురయ్యారు. లక్షలాది మంది రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేశారు. ఇంతటి త్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన ఈ కర్మాగారం చేతులు మారుతుందంటే తెలుగువారందరికీ ఆమోదయోగ్యం కాని విషయమే. యు.పి.ఎ పక్షాన ప్రధాన మంత్రిగా ఉన్న కాంగ్రెస్ కు చెందిన శ్రీ మన్మోహన్ సింగ్ గారు ముందుకు తీసుకెళ్లిన పెట్టుబడుల ఉపసంహరణలో భాగంగా ఆ పరిధిలోకి చేరిన ఉక్కు కర్మాగారాన్ని ఇప్పటి పరిస్థితుల నుంచి కాపాడుకోవడానికి జనసేన పార్టీ తనవంతు కృషి చేస్తుంది. ఈ ప్రతిపాదనను ఉపసంహ రించుకోవలసిందిగా గౌరవనీయ ప్రధాని శ్రీ నరేంద్రమోదీ గారు, కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా గారు, బి.జె.పి. జాతీయ అధ్యక్షులు శ్రీ నడ్డా గారిని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కోరనున్నారు. దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లి ప్రత్యక్షంగా ఈ విజ్ఞాపనను తెలుగువారి పక్షాన ఆయన తెలియచేస్తారు అని నాదెండ్ల మనోహర్ గారు తెలిపారు.

## నరవ గ్రామంలో కళ్యాణ మండపాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందించిన జనసేన నాయకులు



పెందుర్తి (జనస్వరం) : నరవ గ్రామంలో కళ్యాణ మండపాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గం తరపున GVMC కమిషనర్ డాక్టర్ సృజన గారికి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ గారికి వినత రూపంలో తెలియజేయడం జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉన్న కల్యాణ మంటపాన్ని ప్రజా తీర్పుకు వ్యతిరేకంగా సంవత్సర కాలం క్రితం సచివాలయం గా మార్చడం జరిగింది. ఆనాడు పెద్దల సమక్షంలో GVMC అధికారులను, పాలక ప్రభుత్వంను ప్రశ్నించగా 6 నెలల కాల వ్యవధిలో సచివాలయాన్ని వేరే ప్రదేశానికి మార్చి ప్రజలకు అందుబాటులోకి కళ్యాణ మండపం తీసుకు వస్తామని చెప్పడం జరిగింది. 6నెలలు కాదు 1 సంవత్సర కాలం గడిచిన ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదు మరియు ఈ మధ్యకాలంలో సచివాలయం సిబ్బందికి, జోనల్ కమిషనర్ గారికి, ఆన్లైన్ స్పందన కంప్లైంట్ ఇచ్చిన ప్రభుత్వం నుంచి ప్రజలకు అనుకూలంగా స్పందన రావడం లేదు అని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ అభ్యర్థి వబ్బిన జనార్ధన శ్రీకాంత్, మండల నాయకులు తనకాల శ్రీనివాస్ మోటూరు చైతన్య పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రవేట్ పరం చేయవద్దంటూ జనసేన వీర మహిళల సంఘీభావం



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రవేట్ పరం చేయవద్దంటూ సేవ్ స్టీల్ చలో వైజాగ్ అని అఖిలపక్షాలు పిలుపుకు మద్దతుగా జనసేన పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి 75వ వార్డు శ్రీమతి కోన పద్మ గారి ఆధ్వర్యంలో తన గ్రామంలో స్వగ్రామంలో ఉన్న వీర మహిళలతో కూర్చుని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 32 మంది ప్రాణత్యాగాలతో15వేలమందిరైతులుభూములు తీసుకున్న, 22వేల ఎకరాల్లో ఏర్పడినటువంటి స్టీల్ ప్లాంట్, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఏర్పడినటువంటి, ఈ స్టీల్ ప్లాంటు లో ప్రత్యక్షంగా పరోక్షంగా ఐదు లక్షల జనాభా ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అలాంటి ప్లాంటును ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని అన్నారు. ప్రైవేటు పరం చేస్తే సహించేది లేదని అలాంటి ఆలోచన తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న శివ్వాల తనుజ అమ్మాయి కుటుంబానికి రూ. 15000 వేల ఆర్థిక సాయం



న్యూస్ ( జనస్వరం ) : పాలకొండ నియోజకవర్గ బెజ్జి గ్రామంలో శివ్వాల తనుజ అనే అమ్మాయికి బోన్ క్యాన్సర్ ఉందన్న విషయం తెలియగానే పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు గారు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబంతో మాట్లాడి తన ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడే అంతవరకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. ఆ కుటుంబానికి పూర్తి భరోసా ఇవ్వడం జరిగింది. ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా అండగా ఉంటామని, కష్టం వస్తే ఆదుకోవడానికి జనసేన పార్టీ ఎప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొట్నూరు రమేష్, గర్భపు నరేంద్ర, సాయికిరణ్, ప్రసాద్, సంపత్ కుమార్ భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





ఇక నుంచి మీరు జనస్వరం న్యూస్ ను ఆండ్రాయిడ్ ఆప్ లో కూడా సులభంగా చదువుకోవచ్చు. వెంటనే మీ మొబైల్ లోని గూగుల్ ప్లే స్టోర్ కి వెళ్ళి janas-waram NEWS అని సెర్చ్ ఆప్ డౌన్లోడ్ చేసుకోండి. మన జనస్వరం న్యూస్ ను చదవండి, చదివించండి.

- జనస్వరం న్యూస్


గమనిక : మీకు కావాల్సిన న్యూస్ మీద క్లిక్ చేస్తే ఆ న్యూస్ కి సంబంధించిన తదితర వెబ్సైట్ లో న్యూస్ చదవగలరు.

## సంపాదకీయం

ఒక ప్రదేశం నుండి ఇంకొక ప్రదేశంకు ప్రయాణించడానికి చాల విస్తారంగా ఉపయోగించే రవాణా మార్గం రోడ్డు మార్గం. ఏ దేశంలో అయినా ప్రాంతంలో అయినా రోడ్లు ప్రధాన భూ రవాణా వ్యవస్థగా పరిగణిస్తారు. కేవలం ప్రజల్ని ఒక స్థానం నుండి ఇంకొక స్థానానికి తీసుకొని పోవడానికే కాకుండా రోజు వారి సరుకులు, వస్తువులు ఇతరత్రా రవాణా చేసుకునేందుకు కూడా రోడ్డు రవాణా ఉపయోగ పడుతుంది. రాష్ట్రాల నుండి పల్లెల వరకు ప్రతి ఊరి నలుమూలలకు చేరగలిగేదే రోడ్డు రవాణా.

రైలు మార్గాలు, నీటి మార్గాలు, వాయు మార్గాలు చేరలేని మారుమూల ప్రదేశాలకి సైతం చేరువ చేయగలిగేవే రోడ్డు మార్గాలకు కలవు. రోడ్డు అభివృద్ధి అంటే పరోక్షంగా ఆ ప్రాంత అభివృద్ధి అవుతుంది. రోడ్డు అభివృద్ధి చెందితే రవాణా సౌకర్యం కలిగి ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుంది.

రోడ్లు మన అవసరం మాత్రమే కాదు. మన ప్రాణాన్ని రక్షిస్తాయి. మనకు భద్రతను ఇస్తాయి. ఒక అభివృద్ధి చెందే దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తాయి. నిర్మాణ రంగంలో మరియు నిర్వాహణ రంగంలో రోడ్ల నిర్మాణం భారీ శ్రమతో, భారీ మెషీన్లతో, భారీ ఖర్చులతో కూడుకున్న విషయం. అందుకే ఇందులో భారీ ఉపాధి అవకాశాలు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. ముఖ్యంగా స్థానికులకు ఉపాధి సృష్టించగలము.

మనం వివిధ రకాల రోడ్లు, అవి నిర్మాణ మరియు నిర్వాహణ బాధ్యతల మండలుల గురించి, రోడ్ల నిర్మాణానికి ఎవరిని సంప్రదించాలి అనే విషయాల గురించి వీలైనంత తెలుసుకుందాం.

**రోడ్లు వర్గీకరణ :**

రోడ్లు అక్కడ పరిస్థితులు, ట్రాఫిక్ వాల్యూం, ఆర్థిక వ్యవస్థ, ట్రాఫిక్ రకాలు మొదలగునవి పరిగణంలోకి తీసుకొని వర్గీకరిస్తారు. ఇందులో ప్రధానమైనవి : ఎక్స్ ప్రెస్ రహదారులు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, జిల్లా రహదారులు,ఇతరరోడ్లు (పట్టణ,గ్రామీణరోడ్లు).

**ఎక్స్ ప్రెస్ రహదారులు :** ట్రాఫిక్ ని పాక్షికంగా లేదా పూర్తిగా నియంత్రించబడిన హైవేని ఎక్స్ ప్రెస్ హైవే అంటాము. ఈ హైవే లు బహుళ లేన్లతో విభజించిన లేదా అడ్డరోడ్డు కలిగిన హై స్పీడ్ రహదారులు. వీటి పర్యవేక్షణ జాతీయ రహదారుల మండలి (National Highway Authority of India) చూసుకుంటుంది. ఈ జాతీయ రహదారుల మండలి రోడ్లు మరియు హైవే మంత్రిత్వ శాఖ(MoRTH) పరిధిలో పని చేస్తుంది. మొత్తం 1445 KM ఎక్స్ ప్రెస్ హైవే లు దేశం మొత్తంలో ఉన్నాయి. అందులో మొదటి ముంబై-పూణే ఎక్స్ ప్రెస్ హైవే 94.5 KM పొడవుతో 2002 లో నిర్మించ బడింది.

**జాతీయ రహదారులు :** దేశ రాజధానికి అనుసంధానించే ప్రధాన రహదారులను జాతీయ రహదారులు అంటాము. కనీసం రెండు లేన్లతో దేశమంతటా విస్తరించి ఉంటుంది. వీటి పర్యవేక్షణ జాతీయ రహదారుల మండలి (National Highway Authority of India) చూసుకుంటుంది. ఈ జాతీయ రహదారుల మండలి రోడ్లు మరియు హైవే మంత్రిత్వ శాఖ (MoRTH) పరిధిలో పని చేస్తుంది. NH-44 ఇది ఉత్తరాన శ్రీనగర్ నుండి దక్షిణాన కన్యాకుమారి వరకు 3,745 కిలోమీటర్ల పొడవున భారత దేశంలో అతిపొడవైన జాతీయ రహదారి.

**రాష్ట్ర రహదారులు :** రాష్ట్రంలో ప్రధాన నగరాలు, పట్టణాలను అనుసంధానించే రెండవ అతి ప్రధాన రహదారులు రాష్ట్ర రహదారులు. వీటి పర్యవేక్షణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని పబ్లిక్ వర్క్స్ విభాగం (PWD) వారు చూసుకుంటారు. రాష్ట్ర రహదారులు చివరికి జాతీయ రహదారిలో కలుస్తాయి.

# రోడ్డు ఆవశ్యకత – అభివృద్ధికి మార్గం



**జిల్లా రహదారులు :** ప్రధాన రాష్ట్ర రహదారులు మరియు జాతీయ రహదారులకు అనుసంధానంగా జిల్లా రహదారులు పని చేస్తాయి. నగరంలోనే జిల్లా రహదారులు ఉంటాయి. వీటి పర్యవేక్షణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని పబ్లిక్ వర్క్స్ విభాగం (PWD) వారు చూసుకుంటారు.

**ఇతర రోడ్లు :** ఇతర రోడ్లలో ప్రధానంగా గ్రామీణ రోడ్ల గురించి మాట్లాడుకోవాలి. ఇవి సమీపాన ఉన్న జిల్లా ప్రధాన రోడ్లు, రాష్ట్ర ప్రధాన రోడ్లు, జాతీయ రహదారులను కలుపుతాయి. 2000 సం.రం ముందు వరకు రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని నిర్మించేవి. 2000 సం.రం తర్వాత నుండి గ్రామీణ రోడ్లు ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY) పథకం కింద నిర్మిస్తున్నారు. వీటి నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తుంది.

**వివిధ రకాల రోడ్లు :**

మట్టి రోడ్లు తక్కువ ఖర్చుతో పూర్తయ్యి మట్టితో వేయబడుతాయి. సాధారణంగా తక్కువ ట్రాఫిక్ ప్రాంతాలలో మరియు గ్రామాలలో ఇవి వేస్తుంటారు. తక్కువ ఖర్చు మరియు తక్కువ నాణ్యతతో కూడిన రోడ్లు. కంకర రోడ్లు మట్టి రోడ్లతో పోలిస్తే ఇవి కొంచెం నాణ్యత మరియు ఖర్చు కూడా ఎక్కువే. ఇందులో కంకర మరియు ఇసుక మిశ్రమంతో కలిపి నిర్మిస్తారు. WBM రోడ్లు పిండి చేసిన కంకర లేదా తక్కువ పరిమాణం గల కంకర ఈ రకం రోడ్ నిర్మాణం లో బేస్ పదార్థంగా ఉపయోగిస్తారు. ఎక్కువ ట్రాఫిక్ ని లేదా ఎక్కువ బరువుని తట్టుకోలేవు కాని కంకర రోడ్ తో పోలిస్తే మెరుగైన పనితీరు చూపిస్తాయి. కాంక్రీట్ రోడ్లకి నిర్మాణ ఖర్చు ఎక్కువ నిర్వాహణ ఖర్చు తక్కువ. కాని పట్టుత్వం తక్కువ ఉండడం వలన వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఎక్కువ. అందుకే రహదారుల నిర్మాణంలో ఈ రకాల రోడ్లు తక్కువ ఉపయోగిస్తారు. ఎక్కువ ట్రాఫిక్ మరియు బరువుని సైతం తట్టుకోగలవు. నిర్మాణ సమయం కూడా ఎక్కువే. బిటుమేన్ రోడ్లు ప్రపంచవ్యాప్తంగా రహదారుల నిర్మాణంలో ఎక్కువగా ఉపయోగించే రోడ్లు బిటుమెన్ రోడ్లు. వీటి నిర్మాణ వ్యయం తక్కువ నిర్వాహణ వ్యయం ఎక్కువ. నేల సామర్థ్యం మరియు రకం బట్టి వివిధ రకాల గ్రేడ్లు గా విభజించి బిటుమెన్ రోడ్లు వేస్తారు.

రోడ్లు వివిధ కాంట్రాక్ట్ పద్ధతుల ద్వారా నిర్మిస్తారు. అందులో ప్రధానమైనది :

**PPP(PUBLIC PRIVATE PARTNERSHIP) పద్ధతి:**

ఈ విధమైన వాణిజ్య పరమైన ఒప్పందం ప్రభుత్వ మరియు ప్రైవేటు భాగస్వామ్యంతో జరుగుతాయి. ఇందులో ప్రజా సేవ అందించడానికి ఒక ప్రైవేటు రంగానికి ప్రభుత్వ ఆస్తులు నిర్వహణకు గాని పెట్టుబడులు పెట్టడానికి కాని ప్రభుత్వం ఆహ్వానిస్తుంది. ఇందులో పేర్కొన్న లేదా ముందుగా నిర్దేశించిన విధంగా ప్రభుత్వానికి ప్రైవేటు సంస్థకు మధ్య రిస్క్ కేటాయించబడుతుంది. పనులు బాగా నిర్వహించినప్పుడు ముందుగా అనుకున్న విధంగా డబ్బులు లేదా ప్రోత్సాహకాలు ప్రైవేటు సంస్థ కి ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇలాంటి పద్ధతుల ద్వారా నిర్మించడం వలన కొంత పరిధి కాలం వరకు నిర్మించిన భాగాన్ని ప్రైవేటు సంస్థ నిర్వహణ కూడా చూసుకుంటుంది.

**ప్రభుత్వాన్ని రోడ్లు వేయమని ఎలా అభ్యర్థించాలి :**

ప్రభుత్వం చేత అడిగి పని చేయించుకునే హక్కు దేశంలోని ప్రతి ఒక్క పౌరుడుకి ఉంది. కాని ప్రతి దానికి ఒక నియమ నిబంధనలు తప్పక ఉంటాయి. అది మాత్రమే కాదు ప్రభుత్వాన్ని లేదా ప్రాంతీయ నాయకులని ప్రశ్నించే ముందు వాళ్ళు పదవులో ఉన్నారని మనం గుర్తు పెట్టుకోవాలి. అడిగి పని చేయించుకోవడం మన హక్కు ఎలానో, పని చేయకపోతే ప్రశ్నించడం కూడా దేశ పౌరునిగా మన హక్కు.

జాతీయ రహదారులు లేదా హైవే మంత్రిత్వ శాఖ(MoRTH) పరిధిలోని రోడ్ల గురించి కంప్లైంట్ లేదా సమస్యల గురించి దగ్గరలో ఉన్న జాతీయ రహదారుల రీజనల్ ఆఫీస్ కి లేదా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆఫీస్ ని సంప్రదించాలి. మనం పొందు పరిచే ప్రతి రహదారి సమస్యకు వాళ్ళు తప్పక జవాబు ఇస్తారు లేదా పరిష్కారం చూపిస్తారు. మీ ప్రాంతంలో రోడ్డు బాగోలేదనో, లేదా కొత్త రోడ్ వేయమనో ఆ ప్రాంత సర్పంచ్ /గ్రామ పెద్ద /మునిసిపల్ కౌన్సిలర్/ లోకల్ లో ఎన్నిక అయిన లీడర్ కి మీ ప్రాంతంలో ఉన్న కొందరు కలిసి ఒక అభ్యర్ధన పత్రం రాయాలి. రాసిన కొద్ది రోజులు వేచి చూసి అప్పటికి పని జరగకపోతే మీ ప్రాంత ఎమ్మెల్యేకి ప్రాంత వాసులు అంతా కలిసి అభ్యర్ధన పత్రం ఫోటోలతో సహా సమర్పించాలి. ఎప్పటికీ స్పందన లేకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్రాసి ఆ కాపీ ని PWD లేదా రవాణా శాఖ మంత్రికి పంపాలి. ఇక్కడ మీరు గుర్తు ఉంచుకోవాల్సింది ఏమిటి అంటే పైన చెప్పిన పనులు ఏవైన వ్యక్తిగతంగా చేయరాదు.. మీ ప్రాంత ప్రజలతో మాట్లాడి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని మీ డిమాండ్ ని సంఘం లెటర్ హెడ్ పై విన్నవించాలి.

ఈ సందర్భాలలో ఏ ఒక్క నాయకునితో స్థానిక అధికారులతో కాని ఎటువంటి పరిస్థితిల్లో వ్యతిరేఖించవద్దు. ఎట్టి పరిస్థితుల్లో ఒక్కడిగా ముందుకి సాగకుండా అందరితో కలిసి తక్కువ ప్రొఫైల్ తో ముందుకు వెళ్ళాలి. ఏ పని రాత్రికి రాత్రే జరగదు కాబట్టి వేచి చూడాలి. అలా ప్రభుత్వాన్ని ప్రాంతీయ నాయకులని లేదా ప్రభుత్వాన్ని నిలదీస్తే ఏమి జరుగుతుందో మనం చాల ఉదంతాలు చూసాము కూడా. రోడ్డు వేయడానికి కార్పొరేషన్ లేదా ప్రభుత్వ ఆమోదం తప్పని సరి కాబట్టి దీనికి ఎక్కువ సమయం పడుతుంది.

**సంప్రదించాల్సిన చిరునామా :**

ఆంధ్రప్రదేశ్ CM Mail ID : cm@ap.gov.in

ఆంధ్రప్రదేశ్ R&B Minster Mail ID : sankar-narayanamalagundla@gmail.com

ఆంధ్రప్రదేశ్ PWD కాంటాక్ట్స్ : https://aprdc.ap.gov.in/UI/keycontacts.aspx

ప్రభుత్వాలు మారుతున్న ప్రజల జీవన శైలిలో మార్పు మాత్రం శూన్యం లేదా అంతంత మాత్రం గానే ఉంది. రోడ్డు సదుపాయం కల్పించడం వలన ఉద్యోగ అవకాశాలు రావడమే కాక ఇంకొక ప్రాంతానికి వెళ్లి ఉద్యోగాలు చేసుకునే వెసులుబాటు కల్పించిన వారు అవుతారు. ఇప్పటకి రోడ్డు సదుపాయం లేక చాలా చోట్ల, అత్యవసర పరిస్థితిల్లో సైతం భుజాన మోసుకుని లేదా డోలి కట్టుకొని మోసుకుని పోవాల్సిన పరిస్థితులు మనం చూస్తూనే ఉన్నాము. కొన్ని చోట్ల అయితే ప్రభుత్వాలకి విన్నపాలు పెట్టుకుని విసుగు వేసారి ఏమి చేయలేని పరిస్థితుల్లో సొంత డబ్బులు చందాగా వేసుకొని రోడ్డు వేయించుకోవడం మనం ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే చూస్తూనే ఉన్నాము.

ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వాలు ప్రజలకి జవాబుదారీగా కూడా వ్యవహరించాలి. అవసరం లేని వాటికి డబ్బులు తగలబెట్టి ప్రజల్ని సోమరిపోతుల్ని చేసేదానికంటే నాలుగు తరాలకి ఉపయోగ పడే పనుల పైన దృష్టి పెట్టడం మంచిది. వివిధ రకాల పన్నుల పేరుతో మన దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్న ప్రభుత్వం కనీస సౌకర్యాలు అందించడం లేదా అందించాలని కోరుకోవడం మన హక్కు.


#Written By

నాని

ట్విట్టర్ ఐడి : @Thanos_Tweetss

## ముద్దల నగేష్ హత్య కేసు నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

కలిసి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. ఈ అత్యంత పాశవికమైన ఘటనపై ఈరోజు ఉదయం విశాఖపట్నంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అక్కడ నిజానిజాలు మీడియా ముఖంగా ప్రజలకు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ గారు మాట్లాడుతూ మృతుడు నాగేష్ హత్యకేసులో అనేక అనుమానాలు ఉన్నాయని, ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో చేరిన నాగేష్, 26వ తేదీ తల్లిదండ్రులతో మాట్లాడిన తర్వాత అనుమానాస్పద రీతిలో, చదువుకుంటున్న కాలేజీకి కొంతదూరంలో జీడి తోటలో హత్య కాబడి సగం కాలిన శవమవ్వడం అత్యంత హృదయ విచారకరం. ఈ ఘటన చదువుకునే ప్రతి పేద విద్యార్థులకు చదువు దూరం చేయాలన్న ఉద్దేశంతో చేశారేమో అనే అనుమానం కలుగుతుంది. కాలేజీలో ఉన్న యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్ ఏం చేస్తుంది? అని ధ్వజమెత్తారు. పోలీసులు, ప్రభుత్వం కాలేజీ యాజమాన్యంపై ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు? అలాగే అక్కడున్న వైసీపీ ప్రభుత్వ మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు గారు కాలేజీ యాజమాన్యాన్ని ప్రాధేయపడడం చూస్తే కొమ్ముకాస్తున్నారని అనిపిస్తుంది. ఇప్పటివరకు హత్య కేసు నిందితులను పట్టుకోలేకపోవడం పోలీసు శాఖకే అవమానకరం. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన నాగేష్ కుటుంబం నిరుపేద కుటుంబం. ఈ హత్య వలన ఆ కుటుంబానికి అండగా వుండే కొడుకే లేకుండా పోవడం చాలా బాధాకరం అని అన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలి. అలాగే శ్రీ శివాని కాలేజ్, హాస్టల్ యజమాన్యాలను వెంటనే అరెస్ట్ చెయాలి. ఉదాసీనంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కోరారు. వెంటనే నిందితులను పట్టుకొని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జనసేన పార్టీ ఈ ఘటనపై తీవ్ర ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు శ్రీ వన్నెంరెడ్డి సతీష్ కుమార్ పాల్గొని మాట్లాడారు.

## విశాఖ 42వ వార్డులో ఇంచార్జ్ పసుపులేటి ఉషాకిరణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరికలు



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నం స్థానిక 42 వ వార్డ్ లో జనసేన 42 వార్డ్ ప్రెసిడెంట్ ముమ్మిన. నాగమణి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు మైగాపుల. పవన్ కుమార్ సుమారు 100 మంది యువత, మహిళ లు జనసేన పార్టీ లో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథి గా వచ్చిన జనసేన విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి పసుపులేటి ఉషాకిరణ్ అందరికి జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉషాకిరణ్ మాట్లాడుతూ నాగమణి గారి ఆధ్వర్యంలో ఇంతమంది ఉత్సాహంగా పార్టీ సభ్యత్వం తీసుకోవటం చాలా సంతోష దాయకమైన విషయం అని అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి, అందరు కష్టపడి పనిచేసి పార్టీకి మంచి భవిష్యత్ ని ఇవ్వాలి కోరారు. తద్వారా ప్రజలకు అన్ని విధాలుగా సమస్యలలో తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ అభ్యర్థులు నీరుకొండ. దివాకర్, బోడసింగి శ్రీధర్, విఠల్, గోపికల్యాణ్ వానపల్లి. రంగారావు. మాణిక్యాలరావు, గౌరీశంకర్, పెద్దస్థాయి లో జనసైనికులు, వీరమహిళలు వీర మహిళలు గారపాటి. లక్ష్మీ, ప్రమీల, కుమారి N తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ పార్లమెంట్ పరిధిలో పంచాయితీ ఎన్నికల అభ్యర్థుల భద్రత గురించి జిల్లా ఎస్పీ గారికి వినతి పత్రాన్ని అందించిన జనసేన నాయకులు



తూర్పుగోదావరి ( జనస్వరం ) : కాకినాడ పార్లమెంట్ పరిధిలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, జనసేన పార్టీ అభ్యర్థులను నామినేషన్స్ వేయకుండా చాలా ప్రాంతాలలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు పెడుతున్నారు..మంత్రులుస్వయంగాఏకగ్రీవాలు చేయాలనే పిలుపునివ్వడంతో వైసీపీ వాళ్ళు ఈ విధమైన చర్యలకి పాల్పడుతున్నారని అన్నారు. ఇటువంటివి జరగకుండా, మా అభ్యర్థులకి తగిన భద్రత కల్పించాలని బీజేపీ, జనసేన పార్టీలు శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకూడదని హామీ కోరుతున్నామన్నారు. అదేవిధంగా వైసీపీ, టీడీపీ నుంచి హామీ తీసుకోవాలని కోరుతూ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కాకినాడ వారిని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించిన జనసేన పార్టీ PAC సభ్యులు, కాకినాడ పార్లమెంట్ ఇంచార్జ్ పంతం నానాజీ గారు మరియు బీజేపీ కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్ గారు.. ఈ కార్యక్రమం లో కరెడ్ల గోవింద్ గారు, ఆకులమణి గారు, తెలగం శెట్టి వెంకటేశ్వర రావు గారు, బీజేపీ నాయకులు మామిడాల శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొన్నారు..

## గంగవరం గ్రామంలో జనసేన నాయకులు వబ్బిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం




పెందుర్తి ( జనస్వరం ) : 88వార్డ్ సబ్బవరం మండలం గంగవరం గ్రామంలో రాజు గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్పొరేటర్ అభ్యర్థి వబ్బిన జనార్ధన్ శ్రీకాంత్ గారు మాట్లాడుతూ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి జనసేన జెండా పట్టుకున్న కార్యకర్తకి క్రియాశీలక సభ్యత్వం వారధిగా పని చేస్తుందని అన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పని చేయడానికి మన యొక్క శక్తిని పార్టీకి ఏ విధంగా ఉపయోగ పడుతుందో తెలుసుంటుందని, మిగతా పార్టీలు కార్యకర్తలను వాడుకుంటే మన జనసేన పార్టీ మాత్రం జనసైనికుని మరియు వారి కుటుంబం బాగోగులు చూసుకోవడం కోసం ఆలోచిస్తోందని అన్నారు. దానికోసం ఆరోగ్యరీత్యా అవసరమైతే 50 వేల రూపాయలు, అనుకోకుండా జనసైనికుడు మరణిస్తే వారి కుటుంబానికి 5లక్షల ఇన్సూరెన్స్ పాలసీ కూడా లభిస్తుందని అన్నారు. జెండా పట్టుకున్న జన సైనికుడు కోసం పవన్ కళ్యాణ్ గారి నిరంతరం ఆలోచిస్తారని కావున క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారు తప్పనిసరిగా జనసైనికులు ని గుర్తించి వారికి సభ్యత్వం వల్ల వచ్చే లాభాలను వివరించి క్రియాశీలక సభ్యత్వం తీసుకునే విధంగా చైతన్యం చేయాలని అది మీ బాధ్యత అని అన్నారు. రాబోయే రోజుల్లో ఎలక్షన్ లో జనసేన పార్టీ జెండా ఎగిరే లాగా, పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం బలపరిచే లాగ మనందరం పనిచేయాలని సమాజ మార్పు కై మన వంతు సహకరించాలని కోరడం జరిగింది. వెదుళ్ళ నరవ సర్వసిద్ధి రాజు గారు మాట్లాడుతూ ఈ యొక్క క్రియాశీలక సభ్యులుగా మన జనసైనికులు చేర్చుకోవాలని వేరే పార్టీకి చెందిన వారు గానీ కోవర్ట్ లకు అవకాశం ఇవ్వకూడదని చెప్పడం జరిగింది. క్రియాశీలక సభ్యులు ఐడి తీసుకున్న బలిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ అందరినీ కలుపుకొని ఈ మూడు గ్రామాల్లో ఉన్న జనసైనికులు అందరికీ క్రియాశీలక సభ్యత్వం వచ్చేలాగా ఒక బాధ్యతగా చేస్తానని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈగంగవరం శ్రీనుగారు, జగదీష్, నరేష్, రాజు, అర్జునగిరి గ్రామ జనసైనికులు, గోపి, వెదుళ్ళ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో జనసేన, బీజేపీ పార్టీల ఆత్మీయ సమావేశం



రైల్వే కోడూరు ( జనస్వరం ) : నియోజకవర్గ పరిధిలోని చిట్వేలు మండలంలో నేడు రాజు గుంట, కొత్తపల్లి, తిమ్మయ్య గారి పల్లి, అనుంపల్లి పంచాయతీలలో సర్పంచ్ మరియు వార్డు సభ్యుల నియామకం మరియు ఖరారు చేస్తూ ప్రత్యామ్నాయ శక్తిగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు బలోపేతం దిశగా పర్యటన చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త కూడా జనసేన పార్టీ బలోపేతం దిశగా పని చేయాలని, అలాగే జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు.

## అంతర్వేది దేవస్థానంకి చెందిన దివ్యాంగురాలు బొమ్మిడి పెద్దింట్లు గారికి జనసేన నాయకుల రూ.10,000 ఆర్థిక సాయం



రాజోలు ( జనస్వరం ) : అంతర్వేది దేవస్థానంకి చెందిన దివ్యాంగురాలు అయిన బొమ్మిడి పెద్దింట్లు గారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన " జనం కోసం మనం జనసేన " రాజోలు కువైట్ గ్రూప్ వారు రూ. 10,000 ఆర్థిక సహాయం అందించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా అండగా ఉంటున్న కువైట్ జనసేన నాయకులు ఆర్థిక సహాయం అందించడం ఆనందదాయకమని, వారి సేవా కార్యాక్రమాలని అభినందించారు.

## గ్రామీణ ప్రాంతాలలో క్రికెట్ క్రీడాకారులు రాణించాలి : జనసేన నాయకురాలు శ్రీమతి కాంతి శ్రీ గారు



ఎచ్చర్ల ( జనస్వరం ) : రణస్థలం మండలంలో, మండల స్థాయిలో క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. కృష్ణాపురం జనసైనికులకు ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు శ్రీమతి కాంతిశ్రీ గారు క్రికెట్ కిట్ ఇవ్వడం జరిగింది. కాంతిశ్రీ గారు మాట్లాడుతూ టీం అందరికీ అభినందనలు చెబుతూ మీ టీం అందరూ కలిసి మండల స్థాయి కప్పును కృష్ణాపురం పంచాయితీకి తీసుకొని వచ్చేలా గెలవాలని చెప్పారు. సేవా రంగంలోనే కాకుండా, క్రీడా రంగంలో కూడా జన సైనికులు ముందుకు రావాలని రాష్ట్ర, జాతీయ స్థాయిలో శ్రీకాకుళం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కాంతిశ్రీ గారు తెలియజేస్తూ ఎవరికి ఏం అవసరం ఉన్నా తనని సంప్రదించమని కోరారు.

## 21 ఏళ్ల కావ్య (MBA) యువ మహిళ జనసేన పార్టీ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ




విశాఖపట్నం ( జనస్వరం ) : పాకారాయపేట మండలంలో ముఖ్యవ్యాపార కేంద్రమైన తిమ్మాపురం మేజర్ పంచాయితీకి జనసేన మద్దతుగా నిలుచున్న సర్పంచ్అభ్యర్థి కావ్య గెలుపునకు కృషిచేస్తానని జనసేన నాయకులు బోడపాటి శివదత్ అన్నారు. బుధవారం తిమ్మాపురం, అడ్డురోడ్డు జంక్షన్లో యువ మహిళా సర్పంచ్ అభ్యర్థి కావ్యను కలసి మాట్లాడారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు. ఆయన మనోభావాలకు అనుగుణంగానే చాలా గ్రామాల్లో చదువుకున్న యువతీ యువకులకు జనసేన మద్దతు తెలుపుతుందన్నారు. తిమ్మాపురం లాంటి మేజర్ పంచాయితీకి చెందిన ఎంబిఏ చదువుతున్న 21 ఏళ్ళ యువ మహిళా సర్పంచ్ అభ్యర్ధిగా నామినేషన్ దాఖలు చేయడం ఆనందంగా ఉందన్నారు. మా జనసైనికులు కావ్యకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. మా జనసైనికులతో పాటు బీజేపీ మద్దతు కూడా లభించడం ఆనందంగా ఉందన్నారు. తిమ్మాపురంలో జనసేన బలపరిచిన అభ్యర్ది కావ్య గెలుపు ఖాయమని భావిస్తు రు. ఆయన వెంట పప్పల శివ, ప్రసాదుల సేనాపతి లోవరాజు, గణేశ్, లింగంపల్లి జ్యోతికుమార్ తదితర సైనికులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## రత్నగిరిలో జనసైనికుల ఆత్మీయ సమావేశం, స్థానిక ఎన్నికల బలోపేతం గూర్చి చర్చ



అనంతపురం ( జనస్వరం ) : మడకశిర నియోజకవర్గం రత్నగిరి గ్రామంలో ఉన్న జనసైనికుల ఆధ్వర్యంలో రత్నగిరి పంచాయితీ ఎన్నికలకు అభ్యర్థి కోసం చర్చించడం జరిగింది. జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి గత 30 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న టిడిపి నాయకుడు మంజన్న జనసేన పార్టీ యొక్క సిద్ధాంతాలు నచ్చి జనసైనికుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకుల మడకశిర యశ్వంత్ రాయల్ మరియు రోళ్ళ మండలం ZPTC అభ్యర్థి రంగస్వామి చేతుల మీదుగా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అలాగే రత్నగిరి గ్రామం సర్పంచు ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేసేందుకు మంజన్నను జనసైనికులందరు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీ పెట్టింది ప్రజల్లో మార్పు రావాలని ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ రావాలని తెలిపారు. అలాగే ఎలాంటి సందర్భంలోను పార్టీ విడనాడనని చెప్పారు. జనసేన పార్టీ ఉన్నంతకాలం పార్టీలో ఉంటానని చెప్పారు. జనసేన నాయకులు రంగస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అలాగే పార్టీ బలోపేతం గూర్చి దృష్టి పెట్టాలనికోరారు. ఈకార్యక్రమానికిగోపి,హరీష్, ప్రతాప్, సతీష్, రవి, జగదీష్, దిలీప్, మారుతి, లోకేష్, తిమ్మరాజు, యంజేరి, ముఫీజ్, కుమార్ తదితర జనసైనికులు అందరూ పాల్గొన్నారు.

## విజయనగరం జనసేన పార్టీ కార్యాలయంలో గజపతినగరం జనసైనికుల ఆత్మీయ సమావేశం



విజయనగరం ( జనస్వరం ) : జనసేన పార్టీ కార్యాలయంలో గజపతినగరం జనసైనికుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక మరియు ఎన్నికలకు జనసేన పార్టీ కార్యకర్తలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలు మరియు విజయనగరం ఇంచార్జి శ్రీమతి పాలవలస యశస్వి గారు పలు సూచనలు, సలహాలు ఇస్తూ జనసేన పార్టీ తరపున పోటీ చేసిన ప్రతీ కార్యకర్తకు ధైర్యాన్ని నింపి పూర్తి భరోసా ఇవ్వడం జరిగింది. యశస్వి గారు మాట్లాడుతూ గజపతినగరం నియోజకవర్గంలో నరవ గ్రామంలో ఒక సర్పంచ్ మరియు 7 వార్డులలో మెంబర్లు పోటీ చేయటం చాలా గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పండు, పల్లి సత్యనారాయణ, కెల్ల ఈశ్వరరావు, శివ, శంకరరావు, రవితేజ, శ్రీను, పోతల రాంబాబు, Ch.సురేష్, పప్పల వెంకన్న, K. శ్రీను, సిరిపురపు తవుడు, M.పైడినాయుడు పాల్గొనడం జరిగింది.

## నెల్లూరు నగర జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో సమావేశం



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు టౌన్ హాల్లో నగర జనసేన క్రియాశీలక సభ్యులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎవరైతే మొట్ట మొదటి నుంచి పనిచేసిన కార్యకర్తలు ఉన్నారో అందర్నీ కూడా పిలిచి నెల్లూరు జనసేన పార్టీ నాయకులు టోని బాబు గారు సమావేశం ఏర్పరిచారు. గత వారం పవన్ కళ్యాణ్ గారితో ఒంగోలులో కలిసి మాట్లాడిన విషయాలు తెలియజేశారు.పవన్‌కళ్యాణ్‌గారిఆదేశానుసారం అందరిని కూడా కలిసి పని చేయాలని, ఇకమీదట జనసేన పార్టీలో అవకతవకలు జరగకూడదని, అందరం కలిసి సమిష్టిగా పని చేయాలని నిర్ణయించుకున్నారు. పార్టీని ముందుకు తీసుకు వెళ్లాలని బలంగా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఎవరికైనా ఏదైనా సమస్య ఉన్నా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచికంటి శ్యామ్, ప్రవీణ్ యాదవ్, శ్రీపతి రాము, కోలా విజయలక్ష్మి, షానవాజ్, గుడ్లూరు నాగరత్నం, పాప మురళి, శ్రీనివాసులు భాను ప్రకాష్, చెరుకూరి సుబ్బు, శ్రీను, డ్రైవర్ శ్రీను తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవాలకు అడ్డుకట్ట వేద్దాం — గ్రామాల్లో జనసేన పార్టీని బలోపేతం చేద్దాం : జనసేన నాయకులు రామ శ్రీనివాసులు



కడప ( జనస్వరం ) : రాజంపేట జనసేన నాయకులు రామశ్రీనివాసులు పత్రికా ముఖంగా మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్దంగా జరగాలి. అలా కాకుండా స్థానిక వైసీపీ నాయకులు రౌడీ రాజ్యం పేరుతో గుండాయిజం చేస్తాం అంటే భారత రాజ్యాంగ చట్ట ప్రకారం వ్యతిరేకులు అని భావించాల్సి ఉంటుంది. అదేవిధంగా కేవలం వైసీపీ వర్గానికి మాత్రమే కాకుండా ప్రభుత్వ అధికారులు ప్రతి ఒక్కరూ విధ్యతో చేపట్టిన మీ వృత్తి రీత్యా పంచాయతీ ఎన్నికల సందర్భంగా సమాజంలో అందరినీ సహృదయంతో సమానంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉంది అని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జనసేన, బీజేపీ కూటమి ద్వారా పిలుపునిస్తున్నామన్నారు. సమాజ సేవ దృక్పథం, మేధావులు, విద్యావంతులు అందరూ ఏకమై ధైర్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. గెలుపోటములు పక్కన పెట్టి ముందు జనసేన పార్టీ తరుపున పోటీ చేసి స్థానికంగా బలాన్ని పెంచుకోవాలని సూచించారు. పంచాయితీ ఎన్నికలు మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు మనకు లభించే గొప్ప అవకాశం అన్నారు. మన గ్రామాల్లో ఉండే సమస్యలను దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలందరి మద్దతు తీసుకుని బరిలోకి దిగాలన్నారు. పంచాయతీకి వచ్చే నిధులు కేంద్రం నుండి వస్తాయి, కానీ రాష్ట్ర ప్రభుత్వం నుండి కాదు. చాలా మంది అధికార పార్టీ వాళ్ళు మా అభ్యర్థిని గెలిపించకపోతే నిధులు రావు అని భ్రమ పటిస్తుంటారు. ఇటువంటి అపోహలు నమ్మవద్దని చెప్పారు. ఈ ఎన్నికల్లో మన నాయకులనేగెలిపించుకొనిమనగ్రామఅభివృద్ధికి భాగస్వామిగా అవ్వాలని నియోజకవర్గ ప్రతి ఒక్క ఓటరుకు తెలియజేస్తున్నానని తెలిపారు.

## రాజోలులోని వివేకానంద మనో వికాస కేంద్రంలోని దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన జనసైనికులు



రాజోలు ( జనస్వరం ) : పడమటి పాలెం గ్రామం జనసేన నాయకులు, ఆకుల సూర్య సుబ్రహ్మణ్య గణేష్ గారు వారి కుమారుడు చి.అభిరామ్ పుట్టినరోజు సందర్భంగా రాజోలు లోని వివేకానంద మనో వికాస కేంద్రం లోని దివ్యాంగుల కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రూ. 5,000 విలువ చేసే నిత్యావసరాలు అభిరామ్ తాత గారు అయిన ఆకుల వెంకటేశ్వర రావు గారి చేతుల మీదుగా అంద చేశారు. సుబ్రహ్మణ్య గణేష్ గారు మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు జనసేవ కార్యక్రమం ద్వారా ఇలాంటి సహాయం అందించడం ఆనందంగా ఉందన్నారు.

## పలాసలో జీడి కార్మికుల దీక్షకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు



పలాస ( జనస్వరం ) : గత 70 సంవత్సరాలుగా జీడి పరిశ్రమ నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. నైపుణ్యం కలిగిన కార్మికులు పొట్ట కొట్టడమే పరిశ్రమలో భారీ యంత్రాల ప్రవేశపెట్టి యాంత్రీకరణ దిశగా అడుగులు వేస్తున్న యాజమాన్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న జీడి కార్మికులకు మద్దతుగా జనసేన పార్టీ పూర్తి సంఘీభావం తెలిపారు. జీడి కార్మికుల దీక్షకు దీక్షలో జనసేన నాయకులు పాల్గొనడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కలుగజేసుకుని పరిశ్రమలలో యాంత్రీకరణ విధానాన్ని విరమించుకోవాలని, కార్మికులకు అండగా నిలవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

జనసేన ప్రెస్ నోట్స్

## ఇంజనీరింగ్ విద్యార్థి మువ్వల నాగేష్ సజీవ దహనం ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి...

శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి మువ్వల నాగేష్ సజీవ దహనం అయిన ఘటన అత్యంత హృదయ విదారకమైనది. ఈ ఘటన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారి దృష్టికి వెళ్లింది. తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆదేశాలతో ఈ రోజు నువ్వలరేవు గ్రామం లోని నాగేష్ తల్లిదండ్రులను పరామర్శించాము. వారి ఆవేదన కదిలించింది. చాలా బాధాకరం.

ఎచ్చెర్ల శ్రీ శివాని ఇంజనీరింగ్ కాలేజీలో ఈ నెల 21న మొదటి సంవత్సరం లో చేరిన నాగేష్ 26వ తేదీన కన్నవారితో మాట్లాడిన తరవాత అనుమానాస్పద రీతిలో చనిపోవడం పలు సందేహాలకు తావిస్తుంది. కాలేజీ హాస్టల్లో ఉండి చదువుకొంటున్న విద్యార్థి సీతంపేట సమీపంలోని జీడి తోటలో సజీవ దహనం అయి ఉండటం... కాలేజీ యాజమాన్యం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడం అనుమానాలు కలిగిస్తుంది.

ఈ ఘటనపై తక్షణమే ప్రభుత్వం దృష్టి సారించాలి. ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించి సమగ్ర విచారణ చేపట్టి ఈ దుర్ఘటనకు కారకులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పక్షాన డిమాండ్ చేస్తున్నాం. మత్స్యకార కుటుంబం నుంచి వచ్చిన నాగేష్ ఈ విధంగా మృతి చెందటం బాధాకరం. ఆ విద్యార్థి తల్లితండ్రులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ తెలిపారు.

## ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యమిచ్చారు - నాదెండ్ల మనోహర్ గారు...

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారు ఈ రోజు లోక్ సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా ఉంది. కరోనా మహమ్మారితో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలై, మానవాళి మనుగడే ప్రశ్నార్థకంగా మారిన ఇటువంటి విపత్కర సమయంలో అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ లో ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడాన్ని మనందరం హర్షించాలి. దాదాపు రూ. 2 లక్షల 23వేల కోట్లు కేటాయించారు.



కోవిడ్ వ్యాక్సినేషన్ కోసం రూ. 35 వేల కోట్లు కేటాయించడం, గ్రామీణ, జిల్లా స్థాయి ఆస్పత్రుల్లో మౌలిక వసతులు పెంచడం, హైవేస్ పై యాక్సిడెంట్లు జరిగితే వెంటనే వైద్యం అందేలా ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ గారు తీసుకున్న నిర్ణయాలు అభినందనీయం. పబ్లిక్,ప్రైవేటుభాగస్వామ్యంతో విశాఖపట్నం ఓడరేవును అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతించాలి. అదే విధంగా చిత్తూరు నుంచి తమిళనాడుకు, విజయవాడ నుంచి ఖరగ్ పూర్ కు సరకు రవాణా కారిడార్ ను ఏర్పాటు చేస్తున్నారు.

విజయవాడలో ఎక్కువగా ట్రాన్స్ పోర్టు ఆపరేటర్లు ఉంటారు. వారందరికీ ఇది శుభవార్త అని భావిస్తున్నాను. ఇలాంటి ఏర్పాట్లతో యువతకు ఉపాధి పెరగడంతోపాటు వారి భవిష్యత్తు బాగుంటుందని జనసేన భావిస్తోంది. విపత్కర సమయంలో అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను తీసుకువచ్చిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ గారికి జనసేన తరపున అభినందనలు తెలియజేస్తున్నాను అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు.

## ప్రభుత్వ వైఖరి వల్లే ఇంజినీరింగ్ విద్యార్థిని తేజస్విని ఆత్మహత్య - శ్రీ పవన్ కళ్యాణ్ గారు...

ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన ఇంజినీరింగ్ రెండో సంవత్సరం విద్యార్థిని తేజస్విని ఫీజుల బకాయిల వల్ల పరీక్షలు రాయలేని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం. కాలేజీలకు ఫీజు రీ ఎంబర్స్మెంట్ లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వల్లే తేజస్విని బలవన్మరణానికి పాల్పడింది.

విద్యకు పేదరికం అడ్డుకారాదనే ఉద్దేశ్యంతోనే ఫీజు రీ ఎంబర్స్మెంట్ పథకం మొదలైంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా పేదలను చదువులకు దూరం చేసేలా వ్యవహరిస్తోంది. తమకు ప్రభుత్వం నుంచి ఫీజు బకాయిలు రాలేదు కాబట్టి పరీక్షలకు అనుమతించమని కళాశాలల యాజమాన్యాలు తేల్చి చెబుతుంటే పేద విద్యార్థులు, వారి తల్లితండ్రులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. ప్రతి త్రైమాసికంలో ఫీజులు కడతాం అని చెప్పిన ప్రభుత్వం తన హామీని నిలుపుకోవడంలో విఫలం అవుతోంది. కొద్ది నెలల కిందట కూడా ఒంగోలులో క్విస్ విద్యా సంస్థ ఇదే రీతిలో వ్యవహరిస్తే జనసేన పేద విద్యార్థుల పక్షాన నిలిచింది. మరోసారి అదే సమస్య తలెత్తడం వల్లే తేజస్విని ఆత్మహత్యకు పాల్పడింది. ఫీజు రీ ఎంబర్స్మెంట్ విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి పేద విద్యార్థుల ఫీజుల బకాయిలను తక్షణమే చెల్లించాలి. తేజస్విని కుటుంబానికి న్యాయం చేయాలి అని పవన్ కళ్యాణ్ గారు కోరారు.

## బాబాసాహెబ్ అంబేడ్కర్ గారిని అవమానించడం అంటే భారత జాతిని అవమానించడమే...

పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడిలో రాజ్యాంగ నిర్మాత, నిత్య పూజ్యనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం మెడలో సంఘ విద్రోహశక్తులు చెప్పుల దండ వేయడం తీవ్రమైన దుశ్చర్యగాపరిగణిస్తున్నాను. ఆ మహనీయుడుని అవమానించడం అంటే మొత్తం భారత జాతినేఅవమానించినట్లుగా భావిస్తున్నాను.

ఈ దేశానికి దశ-దిశ చూపిన మహనీయునికి మనం ఇచ్చే గౌరవం ఇదా? ఈ అపచారం జరిగి 36 గంటలు దాటిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఏం చేస్తున్నారు? ఇటువంటి సంఘటనలలో దోషులను వెంటనే పట్టుకుని దండించకపోతే ప్రభుత్వం పెద్ద తప్పు చేసినట్లు అవుతుంది. మరో దుస్సంఘటనకు అవకాశం కల్పించినట్లు అవుతుంది. ఈ నేరంలో ఎవరు వున్నా.. వారెంతటి బలవంతులైనా కఠినంగా శిక్షించకపోతే దుష్ట శక్తులు చెలరేగిపోయే ప్రమాదం వుంది. ఈ అపచారాన్ని ఖండిస్తూ చింతలపూడిలో శాంతియుతంగా జరుగుతున్న ఆందోళనలో జనసేన శ్రేణులు కూడా పాల్గొంటున్నాయి. దోషులకు శిక్షపడే వరకూ జరిగే పోరాటంలో జనసేన ముందు ఉంటుంది అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు.

## జనసేన కార్యకర్తల అరెస్టులు గర్హనీయం - నాదెండ్ల మనోహర్ గారు...

కర్నూలు నగరంలో జనసేన పార్టీలో చురుకుగా పని చేస్తున్న శ్రీ అర్షద్ ఈ నెల 13న జరిగిన ముంపు బాధితుల ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాను ప్రజా సంఘాలు ఐక్యంగా నిర్వహించాయి. నాటి ధర్నాలో ప్రజా సంఘాల నాయకుడు అధికారులను పరుష పదజాలంతో మాట్లాడాడని ఆ కార్యక్రమంలో పాల్గొన్న అందరిపై కేసులు బనాయించి అరెస్టులు చేయడం ఎంతవరకు సబబు? శ్రీశైలం ముంపు బాధితులకు న్యాయం జరగాలన్న ఒక సదాశయంతో జనసేన కార్యకర్తలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఇదేనా వారు చేసిన నేరం? పరుష పదజాలంతో మాట్లాడిన వారిపై తగు కేసులు పెట్టండి. మాకేం అభ్యంతరం లేదు. కానీ ఏ నేరం చేయని జనసేన కార్యకర్తలపై కేసులు పెట్టి, అరెస్టులు చేయడాన్ని జనసేన తీవ్రంగా ఖండిస్తోంది. శ్రీ అర్షద్ ను అరెస్టు చేయాలని పలు దఫాలు పోలీసులు అతని ఇంటికి వెళ్లడంతో భయభ్రాంతులకు లోనైన శ్రీ అర్షద్ గారి భార్య శ్రీమతి జబీదా ఆత్మహత్య యత్నం చేశారు. సకాలంలో ఆమెకు వైద్య సహాయం అందించడం వల్ల ఆమె ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. ఒకవేళ ఆమెకు జరగరానిది జరిగితే పోలీసులు, ఈ వై.ఎస్.సి.పి. ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా?

ఇకనైనా పోలీసులు చట్టపరంగా వ్యవహరించి అమాయకులను వేధించడం మానుకోవాలి. లేనిపక్షంలో అందుకు బాధ్యులైన వారిపై ప్రజా న్యాయస్థానంలో జనసేన నిలబెడుతుంది. శ్రీ అర్షద్ కుటుంబానికి జనసేన అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాము అని నాదెండ్ల మనోహర్ గారు తెలియజేసారు.

## జనసైనిక్ పంచ్


జనసైనికుడు

» జగన్ గారికి విశాఖ ప్రజల మీద అంత మమకారం ఉంటే.... ఈ రెండింటిలో ఏదో ఒకటి చేస్తాడు.

1. విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయ కుండా అడ్డుకోవడం. లేదా,
2. విశాఖ ఉక్కును రాష్ట్ర ప్రభుత్వమే కొనుక్కొని నడిపించడం.

ఈ రెండింటిలో ఏది చేయలేదు అంటే త్వరలోనే రాష్టం కూడా అమ్మకానికే...

## వార్డ్ తిరస్కరణపై అభ్యంతరం వ్యక్తం చేసిన జనసేన పార్టీ టెక్కలి ఇంచార్జ్ కణితి కిరణ్



టెక్కలి ( జనస్వరం ) : సంతబొమ్మలి మండలం ఉమ్మిలాడ పంచాయతీలో జనసేన పార్టీ తరుపున 7వ వార్డ్ మెంబర్ గా నామినేషన్ వేసిన బర్రి రాజేశ్వరి నామినేషన్ ఇంటి పన్ను రశీదు సమర్పించని కారణంగా రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. విషయం తెలుసుకున్న జనసేన టెక్కలి ఇంచార్జ్ కణితి కిరణ్ తోటి జనసైనికులతో టెక్కలి జాయింట్ కలెక్టర్ సుమిత్ గారిని స్థానిక ఆర్డీవో ఆఫీస్ నందు కలిసి తమ అభ్యర్థికి సొంత ఇల్లు లేని కారణంగా తను ఇంటి పన్ను రశీదు సమర్పించలేదని తెలిపి తమ అభ్యర్థి నామినేషన్ ను పునఃపరిశీలించి నామినేషన్ ను అంగీకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తమ లాయర్ అనుపల్లి రామారావు, జనసేన నాయకులు పూర్ణ చంద్ర, మూగి శివ, రాంప్రసాద్, సతీష్, చంటి, సాయి, స్వాదీన్ పాల్గొన్నారు.

అనుమతినిచ్చిన కలెక్టర్ గారు :

తిరస్కరించబడిన నామినేషన్ ను జాయింట్ కలెక్టర్ సుమిత్ గారు పరిశీలించి అన్ని పత్రాలు సరిగ్గా ఉన్నాయని చెబుతూ ఎన్నికల్లో బరిలో నిలిచేందుకు అనుమతినిచ్చారు. కణితి కిరణ్ గారి పోరాటానికి అందరూ అభినందనలు తెలిపారు.

## సర్వేపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ తరుపున ఓటరు సహాయ కేంద్రం ఏర్పాటు



సర్వేపల్లి ( జనస్వరం ) : జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు గారి ఆధ్వర్యంలో ఓటరు సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సహాయం కేంద్రం ద్వారా ప్రతి ఒక్కరు కూడా మీ యొక్క ఓటు ఉందా లేదా అనే విషయాన్ని తెలుసుకోవచ్చు అని అన్నారు. అదేవిధంగా ఓటు లేని వారు కొత్త ఓటు నమోదు చేసుకునేందుకు కూడా అవకాశం కల్పించడం జరిగింది. కాబట్టి ఈ యొక్క సదావకాశాన్ని సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉన్న ప్రతి ఒక్కరు కూడా వినియోగించుకోవాలని మేము తెలియజేస్తున్నాం అన్నారు. ప్రజాస్వామ్యంలో మనకు అసలైన ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా మాజీ పార్లమెంటు కన్వీనర్ పోలంరెడ్డి ఇందిరా రెడ్డి గారు, స్థానిక జనసేన పార్టీ నాయకులు పాలపర్తి సురేష్, పినిశెట్టి మల్లికార్జున్, k.వంశీ, m.నరేష్ లు పాల్గొన్నారు.

## రేషన్ సరఫరా కోసం వేలకోట్లు ప్రజాధనం నిర్వీర్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం : విశాఖ పశ్చిమ జనసేన నాయకులు పీలా రామకృష్ణ



విశాఖపట్నం (జనస్వరం) : ఆంధ్ర రాష్ట్రంలో రేషన్ సరుకులు ఇంటింటికి పంచేందుకు చిన్న వ్యానుల కోసం వేల కోట్లు ఖర్చు చేశారు. రేషన్ సంచుల కోసం 750 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం, ఇక ఆ వాహనాల కోసం ఎన్ని వేల కోట్లు ఖర్చు చేసిందో అర్ధం చేసుకోవచ్చు. "గడప వద్దకే నాణ్యమైన బియ్యం" పథకం విఫలం అయిందని 530 కోట్ల పైచిలుకు డబ్బుతో 9260 వాహనాలు కొని చెప్పినపని సక్రమంగా చెయ్యలేకపోతుంది ఈ వైసీపీ ప్రభుత్వం అని అన్నారు. మూడు రోజులు పని చేస్తే మిగతా 27 రోజులు మూలాన పడి ఉంటాయి. ఇలాంటి వాటికోసం ఇన్ని వేల కోట్లు ప్రజాధనాన్ని నిర్వీర్యం చేయడం చూస్తుంటే ప్రభుత్వ అసమర్థత తెలుస్తోందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పౌరులు నెలలో ఒకరోజు రేషన్ సరుకులు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న డీలర్ షాపు కి వెళ్ళి సరుకులు తీసుకోలేని సోమరితనంగా లేరు. ప్రజా ధనాన్ని వైసీపీ కాంట్రాక్టర్లకే ముట్టజెప్పి ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారు. లోటుబడ్జెట్లో, అప్పులు తెచ్చి దుబారా ఖర్చులు చేస్తున్న జగన్ గారు, ఇప్పటికి అయినా బుద్ధి తెచ్చుకొని తప్పులు సరిదిద్దుకోవాలన్నారు. ఈ విషయాన్ని ఆంధ్ర ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఇన్ని వేల కోట్లను ఇలా వృధా చేసేకంటే పరిశ్రమల కోసం వెచ్చించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. గతంలో పార్టీ రంగుల కోసం 1300 కోట్లు వెచ్చించి ప్రజాధనాన్ని వృధా చేశారని గుర్తు చేసారు. అలాగే ఎలక్షన్ కమిషన్ ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలుపూర్తి అయ్యే వరకూ ఆపివేయాలిఅనిమేముకోరుతున్నామనిఅన్నారు.

## కిడ్నీ సమస్యతో బాధపడుతున్న జేజమ్మకు రూ. 11,000 ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు



శ్రీకాకుళం ( జనస్వరం ) : ఇచ్చాపురం నియోజకవర్గం ఇచ్చాపురం మండలం ఉద్దాన ప్రాంతమైన తిప్పన పుట్టుగ గ్రామంలో రెండు కిడ్నీలు దెబ్బతిని సహాయం కోసం ఎదురుచూస్తున్న జేజమ్మ గారికి డయాలసిస్ ఖర్చుల నిమిత్తం జనసేన పార్టీ తరపున 11000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఇచ్ఛాపురం జనసేన పార్టీ నాయకుడు బొండాడ మహేష్ గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి రాకతో కొంతవరకు కిడ్నీ బాధితులకు మేలు జరిగినా సరే ఈ వ్యాధిబారి పడుతున్న బాధితులు సంఖ్య తగ్గడం లేదన్నారు. సమూలంగా ఈ వ్యాధిని నిర్మూలించడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని జనసేన పార్టీ తరపున కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్చర్ల నియోజకవర్గ నాయకులు డా. విశ్వక్ షేన్, ఇచ్చాపురం నియోజకవర్గ నాయకులు దాసు, ప్రశాంత్, పృధ్వి, జనసైనికులు మరియు తిప్పన పుట్టుగా గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా నెల్లూరులో అవగాహన కార్యక్రమం



నెల్లూరు ( జనస్వరం) : ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా నెల్లూరు జిల్లా జనసేన పార్టీ నగర శాఖ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ నందు క్యాన్సర్ మీద కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. జనసేన పార్టీ సీనియర్ నాయకులు టోనీ బాబు గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈరోజు క్యాన్సర్ వ్యాధితో యువత మరియు గంజాయి అనేక వాటికి బానిస అయిపోయి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు, ముఖ్యంగా తల్లిదండ్రులు కాలేజీకి పంపించేటప్పుడు జాగ్రత్తగా తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని జనసేన పార్టీ తెలియజేస్తుందని అన్నారు. గుట్కా వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుంచి వస్తున్నాయో వాళ్ళందర్నీ పట్టుకుని కఠినంగా శిక్షించాలని కేంద్రం ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షానవాజ్ గారు. సుబ్బు, బాబ, కార్తీక్, శివయ్య, ఉదయ్, శీను, వెంకీ, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోండి : జనసేన పార్టీ నర్సీపట్నం ఇంచార్జ్ రాజన్న వీర సూర్య చంద్ర



నర్సీపట్నం ( జనస్వరం ) : నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజన్న వీర సూర్య చంద్ర మరియు నాలుగు మండలాల అధ్యక్షులు నర్సీపట్నం ఏఎస్పీ గారిని కలిసి విజ్ఞాపన అందించారు. పంచాయతీ ఎలక్షన్ లో పోటీ చేయబోయే అభ్యర్థులు ఇతర పార్టీల వారు బెదిరిస్తున్న పరిస్థితి ఇలాంటి వాతావరణంలో బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోమని A S P గారికి విజ్ఞాపన అందించామని మా అభ్యర్థులకు రక్షణ కల్పించాల్సిందిగా విజ్ఞాపన చేసామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా మా జనసేన నాయకులు జనసేన సైనికులు జనసేన అభిమానులు సహకరిస్తామని నాతవరం మండలం చెర్లోపల్లి గ్రామం లో సీసీ కెమెరాలు యాక్టివేట్ చేయమని అంతేకాకుండా ఎలక్షన్ రోజు సీసీ ఫుటేజ్ ఉండేవిధంగా చర్యలు తీసుకోమని విజ్ఞాపన అందించామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు ఊడి చక్రవర్తి, మాకిరెడ్డి చంటిబాబు, మాకిరెడ్డి నాని బాబు, మాకిరెడ్డి బుజ్జి, రామోజీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి ప్రతీక జనసేన NRI సేవా సమితి కువైట్ (గల్ఫ్ సేన — జనసేన )



కువైట్ ( జనస్వరం ) : కువైట్ లో నా అన్నవాళ్ళు లేక తన రెండు కిడ్నీ లు చెడిపోయి తీవ్ర ఇబ్బందులలో ఉన్న పాలకొల్లు కి చెందిన అంబటి వీర్రాజు కు సేవలందించిన కువైట్ జనసేన నాయకులు కంచన శ్రీకాంత్ గారు. వివరాల్లోకి వెళితే గల్ఫ్ దేశమైన కువైట్ లో పశ్చిమగోదావరికి చెందిన అంబటి వీర్రాజు ఫార్వానియా ప్రాంతములో తన రెండు కిడ్నీలు చెడిపోయి దాదాపు 4 నెలలు నుండి రోజు మార్చి రోజు డయాలసిస్ చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. డయాలసిస్ చేసుకోవడానికి డబ్బులు లేక, అకామా లేక అటు ఇంటికి వెళ్ళలేక ఇటు పనిచేసుకోలేక ఎటు వెళ్లలేని పరిస్థితి నరకయాతన తో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని తన మిత్రుడు కనకరాజు ద్వారా తెలుసుకున్న జనసేన NRI సేవా సమితి(కువైట్) ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ కంచన శ్రీకాంత్ గారు వెంటనే రంగంలోకి దిగి అతనికి ధైర్యం చెప్పి జనసేన NRI సేవా సమితి(కువైట్) మరియు గల్ఫ్ జనసైనికుల సహకారం తో 61,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. మన భారతీయ రాయబారి కార్యాలయం అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. రాయబారి కార్యాలయం అధికారులు చక్కగా స్పందించి అతనికి అన్ని విధాలా సహకరించి ఉచిత విమాన టిక్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు కంచన శ్రీకాంత్ గారు, మాదాసు నరసింహా గారు, కనక రాజు గారు కలిసి వీర్రాజు గారిని దగ్గరుండి ఇండియాకు పంపించడం జరిగింది. ఈ సహాయ కార్యక్రమంలో పూర్తి సహకారాలు అందించిన జనసేన NRI సేవా సమితి (కువైట్) కి, అబుదాబి జనసైనికులకి కృతజ్ఞతలు తెలిపారు.

జన స్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైనవాణిని వినిపించాలనుకుంటున్నారా? మీనియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl